

జ్ఞాన యోగం
విచారణ
ఆత్మ తత్వ ప్రకాశిక


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018365

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీసచ్చిదానందమూర్తయేనమః

హిందూమత సిద్ధాంతములలోని

ఆత్మతత్వప్రకాశిక.

ముముక్షుల కత్యంతోపయుక్తంబగునటుల

శ్రీమత్పరమకల్యాణ నిర్గుణ

బ్రహ్మచైతన్యులగు

నీలకంఠపు యుల్లమంద అయ్యదేవర వారిశిష్యుడును

హిందూగరల్సు స్కూల్ మాస్టరును నగు

ఇమడాబత్తుల సుబ్బరాయదాసునిచే

రచియింపఁబడి

రామమోహన ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడెను.

మొదటికూర్పు 1000 కాపీలు.

ఏలూరు 1910] [దీని వెల 9 పైసలు.

ఉపోద్ఘాతము.

ఈశ్వరాంశసంభూతులగు శ్రీ విద్యారణ్యస్వాములవారు రచియించిన పంచదశియను గ్రంథము చదివినది మొదలు, అట్టి ప్రశ్నోత్తరరూపకమగు కొద్దిపాటి పాత్తములను సకలజనోపయోగమగునటులను, ముఖ్యముగ హిందూపాఠశాలలో చదువు బాలుర, బాలికల నిమిత్తమును వ్రాయవలయునని బహుకాలముక్రింద బొడమినసంకల్పము నేటికి స్వామియొనగూర్చినందుల కాయన కనేకవందనములు సమర్పించుటయేగాక ఈ గ్రంథమునుచదువువారి హృదయములలో పూర్ణముగ దీనినినాటింపజేసి సద్యోముక్తినొసంగనై సదా ప్రార్థించుచున్నాడ.

దీనికిముందు హిందూమతసిద్ధాంతములను యొకపుస్తకము ప్రచురించియుంటి. దానిని ముందుజదివియున్నవారికి ఇది బహుసులభముగ నర్థమగుననియు, దీనిననుసరించిప్రకృతితత్వప్రకాశికయను వేవపుస్తకమొకటి ప్రచురింపబోవుచున్నాడ గాన, హిందూమతసిద్ధాంతములను చదువుటవలన మానవులు ప్రపంచమందు

ఓం.

శ్రీసచ్చిదానందగురవేనమః.

హిందూమత సిద్ధాంతములోని

ఆత్మతత్వప్రకాశిక.

1 ప్రశ్న భగవంతుడన నెట్టివాడు ?

ఉత్తరము ప్రపంచమును, అందలి నానావిధజంతుజాలములను. తరు, గుల్మ. లత, పాషాణాదులను పుట్టించి, పెంచి, నశింపజేయువాడు.

2 ప్రశ్న ఆయనను నీవు ఎప్పుడైన జూచితివా ?

ఉత్తరము ఎన్నడును చూచియుండలేదు.

3 ప్రశ్న ఎందుచేత చూడలేదో చెప్పుమా ?

ఉత్తరము చూచుటకు యత్నించితిగాని ఆయన ఎన్నడును కనుపించలేదు.

4 ప్రశ్న అంతగ యత్నించినను ఏలకనుపించలేదో?

ఉ॥ నాయందింక నేలోపములున్నవో గాని నే జెప్పజాలను.

5 ప్ర॥ పోనీ. చూచినవారినెవరినైనఅడిగి తెలిసికొని యుంటివా?

ఉ॥ అడిగితినిగాని, ఎవ్వరును ఆయనఆత్మస్వరూపుడని చెప్పిరేగాని చూపరైరి.

6 ప్ర॥ ఆత్మస్వరూపుడైతేనేమి, ఎందుచేత చూడలేము ని నీవడుగలేదా?

ఉ॥ అడిగితిని. ఆత్మయనగా దృశ్యపదార్థముకాదు. మనము దృశ్యపదార్థములను అనగా పంచభూతవికారమగు పదార్థములనుమాత్రమే చూడగలుగుదుమని శలవిచ్చిరి.

8 ప్ర॥ పంచభూతవికారమనగ నెట్టిదని యడిగితెలిసికొంటివా?

ఉ॥ అది భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశములను, పంచభూతములయొక్క మిశ్రమాంశమనిరి.

9 ప్ర॥ ఈయైదుభూతములైనను దృశ్యములేనా యని యడిగితివా?

ఉ॥ అడిగితి. ఇందు వాయురాకాశములనుమాత్రము వానివృత్తులనుబట్టి తెలియుదుమనిరి.

10 ప్ర॥ ఆవృత్తులెట్టివో తెలిసికొంటివా?

ఉ॥ చలనముచేత వాయువున్నట్టును, అవకాశమిచ్చుటచేతగాని, శబ్దముచేతగాని, ఆకాశము వున్నట్టును, తెలిసికొమ్మనిరి.

11 ప్ర॥ వాయురాకాశములను వానివృత్తులనుబట్టి తెలిసికొమ్మనిరి: తక్కినమూడుభూతములును ఏల దృశ్యములనిరి?

ఉ॥ అవి మనశరీరమువలె స్థూలభూతములుగాన, దృశ్యములని చెప్పిరి.

12 ప్ర॥ ఈయైదుభూతములును ఒకవిధమేనాయని యడిగితివా?

ఉ॥ అడిగితి. అవి రెండువిధములని తెలవిచ్చిరి.

13 ప్ర॥ ఆరెండువిధము లెట్టివో తెలిసికొంటివా?

ఉ॥ స్థూలభూతములు, సూక్ష్మభూతములని ముందు హిందూమత సిద్ధాంతములలోనే బోధించితిమి యనితెలవిచ్చిరి.

14 ప్ర॥ స్థూలభూతములు దృశ్యములుగాన తెలిసికొంటిమి. సూక్ష్మభూతముల నెట్లెఱుంగవలయునో తెలిసికొంటివా?

ఉ॥ శబ్దగ్రహణముచేత నాకాశమును, స్పర్శగ్రహణ
ముచేత వాయువును, రూపగ్రహణముచేత నగ్ని
ని, రసగ్రహణముచేత జలమును, గంధగ్రహణ
ముచేత పృథివియు నున్నట్టు తెలియుమనిరి.

15 ప్ర॥ అయితే నికనీ పంచభూతవికారమెట్టిదనిరి?

ఉ॥ ఈయైదుభూతములును ఒకదానితోనొకటి మిశ్ర
మమై అన్యరూపముగ జూపట్టునవియని శలవిచ్చిరి.

16 ప్ర॥ అట్లు మిశ్రమమై యుండునవి ఏవియోకనుగొం
టివా ?

ఉ॥ మనముచూచే సమస్తజంగమస్థావరాదులును అ
ట్టివేయని తెలిసికొన్నానిరి.

17 ప్ర॥ ఒక్కొక పదార్థమునం దీయైదుభూతములును
ఏలాగామిశ్రితములై యున్నవో తెలుపుడనలేదా?

ఉ॥ అంటిని వారివిషయమై ఒక ఉపమానముమీద
బోధించితి.

18 ప్ర॥ ఆబోధ ఎట్టిదో నేను వినియెద చెప్పుమా?

ఉ। ఒక కొయ్యయందు శబ్దమున్నదిగాన దానింబట్టి
యాకాశభూతమున్నట్టును, ఆకొయ్యకఠినముగ
మనచేత స్పృశింపబడుచున్నదిగాన, వాయుభూ

తమున్నట్లును, ఆకొయ్యను మరియొకకొయ్య తో మర్దించినయెడ, అగ్నిబుట్టునుగాన, నగ్నిభూతమున్నట్లును, దానిని గాల్చగవచ్చిన పొగవలనగాని, నమలగ కనుపించు రుచివల్లగాని, జలభూతమున్నట్లును, కొయ్యను కాల్చిన బూడిదగాని, లేక కొయ్యచేకి మన్నేయగునుగాన, దానియందు పృథివీభూతమున్నట్లును ఎరుంగవలయు. ఇట్లుమనకు దృశ్యమగు ప్రతిపదార్థమునందు ఇట్టి విచారణవలన పంచభూతములున్నట్లు తేలుచున్నదిగాన, రూపనామములుగల ప్రతివస్తువును పంచభూత వికారమని ఎఱుంగుమనిరి.

19 ప్ర॥ అట్లైతే ఆత్మదృశ్యపదార్థము కాకుంటే, ఊపృక్ష్యాదుల నెట్లుచేయుచున్నదని యడిగితివా ?

ఉ॥ వాయువు దృశ్యపదార్థము కాకున్నను, వృక్షాదులను కదలించుచుండగ, మనముచూడడము లేదాయనిరి.

20 ప్ర॥ అయితే నిట్టియాత్మను మూడకుండనే ఉన్నట్టు వారేలాగు ఆమోఘపరిచిరి ?

ఉ॥ ఈ యాత్మను జ్ఞానులుమాత్రము ఉన్నట్లు తెలిసి ఎల్లరకు బోధించుచున్నారనిరి.

21 ప్ర॥ వారినేత్రములు మననేత్రములవంటివేగద, వారు మరియేసాధనమువల్ల ఈయాత్మను కనుగొని యున్నారనిరి?

ఉ॥ వారికీనేత్రములకంటె వేరైన జ్ఞాననేత్రమను సాధన మున్నదనిరి.

22 ప్ర॥ ఈనేత్రమువారి కెచటనున్నదో, తెలిసకొంటివా?

ఉ॥ వారి హృదయకమలమం దున్నదనిరి.

23 ప్ర॥ వారేసాధనచే నీనేత్రమును కనుగొనిరో?

ఉ॥ జ్ఞానమను సాధనచే కనుగొనిరనిరి.

24 ప్ర॥ ఈజ్ఞానమునకై వారేసాధన చేయవలెననిరి?

ఉ॥ పెద్దలు బోధించెడి వాక్యములును, దైవమునుగురించి బోధించు వేదవేదాంగములును, పరిశీలించుటయే సాధనమనిరి.

25 ప్ర॥ ఈజ్ఞానము కలుగుటకు నింకనేమైన సాధనలున్నవేమో, కనుగొంటివా?

ఉ॥ పెద్దలవాక్యములు వినుటవల్లను, దైవసంబంధియగు ముందుచెప్పిన గ్రంథములు చదువుటవల్లను, భక్తి, వైరాగ్యములు కలుగుటయే సాధనమని తెలవిచిరి.

26 ప్ర॥ ఆభక్తివైరాగ్యము లెట్టివో తెలిసికొంటివా?

ఉ॥ పెద్దలవాక్యములు వినుటయందును, దైవసంబంధమగు గ్రంధములు చదువుటయందును, అందలి విధులను స్వీకరించి, నిషేధములను విసర్జించుటయేనని.

27 ప్ర॥ అయితే నీయాత్మ ఎచ్చటనుండుననిరి?

ఉ॥ అది అంతటను నిండియున్నదనిరి.

28 ప్ర॥ మీరు శలవిచ్చినట్టు చెట్టుకదలుటచేత వాయువు ఉన్నట్టు తెలిసికొంటిని. ఈయాత్మ ఉన్నట్టు దేనివలన తెలియునగునని యడిగితివా?

ఉ॥ ప్రపంచమును అందలి నానావిధ జంతుజాలాది సృష్టిస్థితి, లయములనుబట్టి తెలియుననిరి.

29 ప్ర॥ ఈయాత్మ ఏపనిముట్లతో ఈపనులను చేయుచున్నదని యడిగితివా?

ఉ॥ ఏపనిముట్లులేకయే ఇట్లు చేయుశక్తి దానియందిమిడియున్నదనిరి.

30 ప్ర॥ ఆశక్తికేమైన పేరుకలదనిరా?

ఉ॥ మాయయనుపేరు కలదనిరి.

31 ప్ర॥ ఈమాయయందు మరియేమైన గుణములు కలవే మో? తెలిసికొంటివా?

ఉ॥ సత్వము, రజస్సు, తమస్సు, అనుమూడుగుణము లు కలవనిరి.

32 ప్ర॥ ఈ త్రిగుణములేనా సృష్టి, స్థితి, లయములను చే యునదియని యడిగితివా?

ఉ॥ అడిగితి ముందుచెప్పిన ఆత్మనుగూడియే చేయగ లుగునని శలవిచ్చిరి.

33 ప్ర॥ ఈసృష్ట్యాదులను చేయువారు బ్రహ్మ, విష్ణు, రు ద్రులందురే అదియేమని అడిగితివా?

ఉ॥ అడిగితి. త్రిగుణాత్మకమగు నీయాత్మసత్తకే అ యావృత్తులనుబట్టి ఈనామములువచ్చెనని యాన తిచ్చిరి.

34 ప్ర॥ కొందరిది మాయాకల్పనయని అందురేల నని యడిగితివా?

ఉ॥ అడిగితి. ఉన్నట్టుభ్రమపరిచి, చూపి, తుదకు లేక పోవుచున్నది గనుక అట్లందురనిరి.

35 ప్ర॥ అయితే నీయాత్మకుగూడ నిట్టిలక్షణములేమైన నున్నవేమో, తెలిసికొంటివా?

ఉ॥ సత్యము, జ్ఞానము, ఆనందము, నిత్యము, పరిపూర్ణములను అయిదులక్షణములుగలవని శెలవిచ్చిరి.

36 ప్ర॥ సత్యమనగ నెట్టిదో తెలిసికొంటివా?

ఉ॥ కాలత్రయమునందును దేనిచేతను బాధింపబడక ఏకరూపముగనుండునదియనిరి.

37 ప్ర॥ జ్ఞానమనగ నెట్టిదియనిరి?

ఉ॥ ఏవస్తుసహాయము లేకయే, తానుస్వయముగ ప్రకాశింపుచు, తనయందున్న సమస్తమును ప్రకాశింపచేయునది యనిరి.

38 ప్ర॥ ఆనందమనగ నెట్టిదో తెలిసికొంటివా?

ఉ॥ ఏకొరతయూ లేకఉండునది యనిరి?

39 ప్ర॥ ఇంక నిత్యమన నెట్టిదియనిరి?

ఉ॥ త్రికాలములయందును ఉండునదియని యానతిచ్చిరి.

40 ప్ర॥ పరిపూర్ణమన నెట్టిదియనిరి?

ఉ॥ అదియు అంతటనిండియుండునదియని తెలిసికొమ్మనిరి.

41 ప్ర॥ ఈఖ్యాదులక్షణములును లోకమున మరిదేనియందును లేవాయని యడిగితివా?

ఉ॥ దేనియందువిచారించినను ఒకటియుంటేమరియొకటిలేనట్లు ఋజువుపరిచిరి.

42 ప్ర॥ పరమాత్మ ఏవికారములేనిదియనియంటిరే, ఇప్పుడీగుణత్రయముతోగూడినసత్తగాక, పంచలక్షణములుగూడ నీయాత్మయందెచటనుండికలిగెనో కనుగొంటివా?

ఉ॥ ఇటుచిత్తగింపుడు. సూర్యబింబమునుండియే బహిర్గతమై, ప్రపంచమంతటను వ్యాపించి, సర్వజీవులచే సర్వవ్యవహారములను చేయించు ప్రకాశమున్నట్లే, ఆత్మయందును నీసత్తయట్లున్నదని తెలవిడిరి.

43 ప్ర॥ ఇకద్వైతమునుగురించి మనము తెలిసికోవలసినపద్ధతి ఇదియేనయని యడిగితివా?

ఉ॥ అవును. ఆయనదృశ్యముకాకున్నను ఆయనసత్తా

వల్లకలిగిన సమస్త ప్రపంచమును, దానియందుం డుచర్యనుబట్టియే యెఱుగుమని యాజ్ఞాపించిరి.

44 ప్ర॥ అప్పుడు పరోక్షముగ నెఱుగవలసినదేగాని పరమాత్మ ప్రత్యక్షము లేదా యెఱుగదాయని యడిగి యుంటివా?

ఉ॥ ఇట్లు రూపనామములుగల ప్రతివస్తువును భగవత్స్వరూపవ్యతిరిక్తమని ఎరింగి, నిషేధించుట వలన కలిగే భక్తిజ్ఞాన, వైరాగ్యములవల్ల ఆత్మస్వరూపము ప్రత్యక్షమేయగుననిరి.

45 ప్ర॥ ఈలా కారణుడైనపరమాత్మ డొకడున్నాడని మనమనుకోవలసిన యవసరమేమని అనలేదా?

ఉ॥ అట్టి కారణుడు లేకయే ఇట్టిజగద్విచిత్రముగలుగుట యసంభవముగాన, వానినిట్లువిభజించి ఎఱుంగవలసిన యవసరమున్నదని తెలవిచ్చిరి.

46 ప్ర॥ దానిస్వభావముచేత నిట్లగుచున్నదని ఏలతలంచగూడదని అడుగలేదా?

ఉ॥ ఆలాతలంచగూడదు. ఎందుచేతనన నీవుచెప్పిన స్వభావమనగ స్వరూపమేయగుననిరి.

47 ప్ర॥ అదియెట్లో విరళముగ ఎఱింగితివా?

ఉ॥ ఎఱింగితిని, ఎట్లంటిరా కారణములేని కార్యముం డునేమో విచారించిచూడుమనిరి,

48 ప్ర॥ కార్యకారణములనగ నెట్టివో?
ఉ॥ అగ్నియనుకారణములేకయే పొగయను కార్యముండుట యసంభవమనిరి.

49 ప్ర॥ మంచిది. ఇట్టియాత్మస్వరూపమునుగుఱించి మన ము విచారించవలసినయవసరమేమని నీవు అడిగి తెలిసికొంటివా?

ఉ॥ ఈయవసరమే లేనియెడల మనముఅధోగతిపాలు, అనగ నరకముపాలగుదుమనిరి.

50 ప్ర॥ ఆనరకమెట్టిదియని అడుగలేదా?

ఉ॥ ఎన్నడు భగవద్దర్శనములేక మాయాభ్రాంతు లందగిలి దుఃఖమునొందుచుండుట యనిరి.

51 ప్ర॥ ఆభగవంతుడెట్టివాడని విచారించితిరని య డిగితివా?

ఉ॥ లోకమునజరుగుచున్న చర్యలనుబట్టి ఇందుకు కారణుడొకడున్నాడని తెలిసికొంటిమని.

౫౨ ప్ర॥ కారణుఁడొకఁడున్నాఁడని యూహించవచ్చును గాని వానిగురించి ఇంతవిశదము వ్రాసికొన్నట్లు తెలిసెనో?

ఉ॥ వానినిగురించివిచారించవలసినది, దాని ప్రభావము లోకలోకటి తెలియవచ్చెననిరి.

౫౩ ప్ర॥ ఈ భావములన్నియు మాయాకార్యములనియుండవలెనని యనుగలేదా?

ఉ॥ అవును. ఈమాయాకార్యములనువిడువగ, మిగిలిన కారణశేషమాత్రనే పరమాత్మయని అంటిమిగదా, యనికలవిశో.

౫౪ ప్ర॥ అప్రదీప్తప్రపంచకార్యయంతియు మాయామాత్రముగానే ఎరుంగవలెనాయని సెలవిచ్చియుంటివా?

ఉ॥ మాయసత్తమించిపెర్పడిన త్రిగుణాత్మలస్త్రయని భ్రమించవాడుకేతోగాని, వస్తుతః మాయదేనని ఎరుంగుమనిరి.

౫౫ ప్ర॥ అప్పుడు పరమాత్మను ఎట్టివానిగ ఎరుగవలయునని అడుగలేదా?

ఉ॥ నిర్వికారునిగ నెరుంగవలయుననిరి.

౫6 ప్ర ఇట్లు పరమాత్మను, మాయాచర్యలను విభజించి ఎఱుగుటవలన వారికేమి లాభము కలిగెనో, తెలిసికొంటివా?

ఉ ప్రపంచముతో తనకు సంబంధము గలదనే భ్రమను విడిపించి, దుఃఖనివృత్తులనుగ జేసెననిరి.

౫7 ప్ర ఈ దుఃఖనివృత్తి వలన వారికేమిలాభము కలిగెనో తెలిసికొంటివా?

ఉ తమను ఆనందరూపులనుగ జేసెనని తృప్తినొందియున్నామనిరి.

౫8 ప్ర ఆనందరూపులనగ, వారిశరీరలావణ్యములనుజూచియా, ఏమియంటివా?

ఉ కాదు. వారు లోకమందు పొందెడి సుఖదుఃఖరూపమగు ప్రతివిషయమును ఆనందముగ ననుభవించుటయనిరి.

౫9 ప్ర అపుడు వీరికి ఇది ప్రపంచమనియు, ఇదిపరమనియు. తోచుచుండునాయని అడిగితివా?

ఉ ఆటుతోపింపజేసెడి ప్రతివిషయమునకును ఆధార

మగు పరమాత్మయందే వారిలక్ష్యముండునని శ
లవిచ్చిరి

60 ప్ర ఆలక్ష్యమెంతవరకు వారికుండుననిరి?

ఉ పరమాత్మ స్వరూపముతప్ప అన్యమాలోచనంతవ
రకుండుననిరి.

61 ప్ర ఏమాలోచనప్పుడు పరమాత్మయందు వీరిలక్ష్య
ముంచుట ఎట్లని అడుగలేదా?

ఉ అందుకు నీప్రశ్నయే ఉత్తరము. ప్రపంచమందు
విషయవ్యాపకమున్నంతవరకు, దానినుండి త్రిప్పి
పరమాత్మయందుంచుమనిరి. వారిలక్ష్యము పర
మాత్మగానే వ్యాపకమగునపుడు ఇకలక్ష్యముం
చుట లేనియుండదనిరి.

62 ప్ర అప్పుడు ఆయనుభవము నెరుగుట ఎట్లని నీవడు
గలేదా?

ఉ నీవు జ్ఞానిని పొందినప్పుడే ఎరుంగుదువని శెలవిచ్చిరి.

63 ప్ర ఇందుకు ఏదైన అనుభవము చూపవలదాయని
అడిగితివా?

ఉ. అనుదినము నీవు పొందుచున్న సుషుప్తి సుఖమే, ఇందుకు తగిన యుదాహరణము.

64 ప్ర. ఈవిషయము నాకగ్రాహ్యముగనున్నది, స్వామీ దయచేసి దీనివివరించి బోధింపుమని ప్రార్థించలేదా

ఉ. జాగ్రతలో నీవు పొందుచున్న సుఖదుఃఖములంతయు సుషుప్తిలో మరచి, హాయిగ నిద్రించినట్లు, దేహేంద్రియాదులు తాము గాదని మరచి, ఆత్మయే తనస్వరూపముగ పరిణమించుట మోక్షమని శలవిచ్చిరి.

65 ప్ర. అయితే నిత్యానందలక్షణము పరమాత్మదంటివే, అది దేహస్వరూపులగు వీరికివేలాగునని నీవడిగియుంటివా?

ఉ. నీవన్నామనగ, దేహదృష్టిని విడిచి ఆత్మయే తామనుదృష్టియందు, లక్ష్యముంచి ఉన్నారు గనుకనే, తాముసదా మోక్షసామ్రాజ్యాల నుందురనిరి.

66 ప్ర. నిరాకారుడైన ఆత్మను మీరెట్లు సేవింతురని అడిగితివా?

ఉ॥ ఆయన యనంత కల్యాణ గుణములను బట్టియే సేవింపనగుననిరి.

67 ప్ర॥ రూపములేనివానికి గుణములెట్లు కల్పించిరో?

ఉ॥ భక్తులు ఆపత్కాలములయందు ఆయనను వేడగావచ్చి, రక్షించడములేదా యనిరి.

68 ప్ర॥ అప్పుడీ పరమాత్మ రూపనామములు కలదాయె గదాయని యనలేదా?

ఉ॥ రూపనామములుగల నిన్నురక్షించుటకు, ఆపరమాత్మయు రూపనామములు ధరించవలసివచ్చెననిరి.

69 ప్ర॥ ఇందులకేమైన దృష్టాంతము గలదాయని యడిగితివా?

ఉ॥ గజేంద్రమోక్షమను గ్రంథములో గజేంద్రుడు చేసినప్రార్థనయే దృష్టాంతమనిరి.

70 ప్ర॥ ఇన్నిచిన్నెలు గలవానిని ఎట్లెరుంగనగునో తెలిసికొంటివా?

ఉ॥ ఆత్మానాత్మ వివేచనయును, జ్ఞానసాధనచేతనే ఆ యనను ఎఱుంగదగుననిరి.

71 ప్ర॥ ఆవివేచన నాకెట్లులభించునని అడుగలేదా ?

ఉ॥ ఆవిషయమైచెప్పెడి గ్రంథములను చదువుటచేతను, పెద్దలవాక్యములు వినుటచేతను లభించునవిరి.

72 ప్ర॥ ఆవాక్యములు నాకెవరు బోధజేతురని అడిగియుంటివా ?

ఉ॥ ఆవిషయముల నెరిఁగినవారిని వెదకి, వానిసేవ జేసినయెడ బోధింతురనిరి.

73 ప్ర॥ గ్రంథము లెచ్చటనైన దొరుకును, పెద్దలెచట కాన్పింతురని యడిగితివా ?

ఉ॥ వీరు సమస్తధర్మముల నెఱింగియు, ఎఱుగనివారివలె ఆత్మానుసంధానపరులై, అచ్చట అచ్చట నుందురనిశెలవిచ్చిరి.

74 ప్ర॥ అట్టివారిని తెలియుటెట్లని యడిగితివా ?

ఉ॥ వారి ప్రవర్తనలనుబట్టి ఎఱుంగవలెననిరి.

75 ప్ర॥ వారిట్టియాత్మస్వరూపులై యుండియు, లోకమునందెల్లు సంచరింతురని అడుగలేదా ?

ఉ॥ లోకమునందుండినను లోకవాంఛలందగులక, కామాదుల నడంచి, ఆత్మావలోకనపరులై, యదృచ్ఛాలాభ సంతుష్టిచే, లేకాఉన్నట్లు అన్యులకుతోచే ఈప్రారబ్ధోపాది ముక్తిపర్యంతము, తమ్మునను సరించినవారికి ఈసద్ధర్మములం దెలుపుచు, లోకమున సంచరించుచుందురని శలవిడరి.

ఓం తత్ సత్

